అధిక జనాభా దేశ ప్రగతికి అవరోధం : డాక్టర్ మణి ప్రియ

నవ తెలంగాణ- మిడ్జిల్

అధిక జనాభా దేశ ప్రగతికి అవరోధమని ఒకరు లేక ఇద్దరే కుటుంబానికి ముద్దాని డాక్టర్ మణి ప్రియ అన్నారు. మంగళవారం ప్రపంచ కుటుంబ నియంత్రణ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో ఆశా వర్కర్లతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మేమిద్దరం మాకు ఒక్కరు ఉండాలని కోరుకోవాలని తెలిపారు అమ్మాయిలు వివాహం వయసు 18 సంవత్సరాలు నిండి ఉండాలని అబ్బాయిలు వివాహ వయసు 21 సంవత్సరం నిండినకనే పెళ్లిళ్ల చేయాలని ఆమె తెలిపారు. దేశ అభివృద్ధి కోసం కుటుంబాన్ని నియంత్రణను పాటిద్దాం అని బిడ్డకు ,బిడ్డకు మధ్య మూడు సంవత్సరాలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియమ్మ దేవయ్య జంగయ్య ఆశా వర్కర్లు చంద్రకళ, నర్మదా,యాదమ్మ చెన్నమ్మ, లక్ష్మి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
బుధవారం 12 జూలై 2023

పాఠశాల తనిఖీ

నవతెలంగాణ- బాలానగర్

కస్తూర్బాగాంధీ పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సక్రమంగా పెట్టడం లేదని కొన్ని పాఠశాలలో కలుషిత ఆహారము తిని విద్యార్థులు ఆసుపత్రి చేరడంతో జిల్లా కలెక్టర్ రవి నాయక్ అన్ని కస్తూర్బాగాంధీ పాఠశాలలను తనిఖీ చేశారు. మంగళవారం మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు. స్పెషల్ అధికారి పాఠశాలలో భోజనాలు చేసి నివేదికను కలెక్టరుకు పంపినట్లు తెలిపారు. విద్యార్థులకు అసౌకర్యాలు కలిగిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కాంగ్రెస్ 'దూకుడు'

- ఈనెల 20 బహిరంగ సభకు సమాయతం
- మంగళవారం వనపర్తిలో 100 కార్లతో భారీ ర్యాలీ
- అదేరోజు కూచుకుళ్ల, మేఘారెడ్డి, జూపల్లి పార్టీలో చేరిక
- ప్రియాంక సభ కోసం ఏర్పాట్లు
- అసంతృప్తి దారులను బుజ్జగించే యత్నం



మొన్నటి వరకు చతికి బడిన కాంగ్రెస్ పార్టీలోకి వలసలతో ఊపులో ఉన్నది. మొన్నటి వరకు అసంతృప్తితో ఉన్న నేతలు పార్టీని వీడటానికి సిద్ధమౌవుతున్నారు. ఈనెల 20 కొల్లాపూర్ నిర్వహించే సభలో ప్రియాంక ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి ఏర్పాట్లను సిద్ధం చేసుకుంటున్నారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, గతంలో టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోధర్‌రెడ్డి ఆయన కుమారుడు డాక్టర్ రాజేష్‌రెడ్డిలతో పాటు అనేక మంది కార్యకర్తలు నాయకులు పార్టీలో చేరే అవకాశాలున్నాయి.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ ఊపుమీద ఉంది. 2018లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఒక కొల్లాపూర్ నుంచి మాత్రమే ఎమ్మెల్యేగా బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలిచి రెండు నెలలకే బీఆర్ఎస్ చేరి పోయారు. అక్కడి నుంచి ఓడిపోయిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్‌పై తిరుగుబాటు బావుట ఎగరవేశారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాంతరంగా కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ కౌన్సిలర్‌ను గెలిపించుకున్నారు. బీఆర్ఎస్‌లో ఇమడ లేక ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. జిల్లాలో మొత్తం 14 సీట్లను గెలిపించి అధికార పార్టీకి సవాల్ విసరాలని చూస్తున్నారు. ఆయనకు తోడుగా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీగా ఉన్న దామోధర్‌రెడ్డి తోడయ్యాడు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డికి ఎమ్మెల్సీకి పడటం లేదు.గౌరవం లేని చోట ఉండలేమంటూ బహటంగానే విమర్శలు పెట్టి కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి సిద్ధమైయ్యారు. వనపర్తి జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్‌రెడ్డి ,పెద్దమందడి ఎంపీపీ బీఆర్ఎస్‌ను వీడుతున్నట్లు ప్రకటన చేసి రాజీనామా చేశారు. వెనువెంటనే లోక్‌నాథ్‌రెడ్డి రాజీనామాను వెనక్కి తీసుకున్నారు. ఇందుకు ఆర్థిక అంశాలే కారణమని ఆయన చెబుతున్నారు. ఇక మేఘారెడ్డి మాత్రం కాంగ్రెస్ పార్టీలో చేరి వనపర్తి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలన్న తలంపుతో ఉన్నారు.

ప్రముఖ ఎన్ఆర్ఐ కాంగ్రెస్‌లో చేరిక

కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ప్రముఖ ఎన్ఆర్ఐ ఐక్యత పౌండేషన్ చైర్మెన్ రాఘవేందర్‌రెడ్డి సుంకిరెడ్డి సైతం ఇప్పటికే కాంగ్రెస్ కండువా కప్పుకున్నప్పటికీ కొల్లాపూర్‌లో జరిగే బహిరంగకు ఆయన కార్యకర్తతో తరలి వచ్చి ప్రియాంక గాంధి సమక్షంలో అధికారికంగా పార్టీలో చేరనున్నారు. డిల్లీలో రాహుల్ గాంధి సమక్షంలో చేరి కల్వకుర్తి వచ్చిన సందర్భంగా పట్టణంలో జరిగిన ర్యాలీ ఒక ఊపునిచ్చింది. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి సైతం పార్టీలో చేరుతున్నట్లు తెలుస్తోంది.

భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు

కొల్లాపూర్‌లో జరిగే కాంగ్రెస్ సభకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రియాంక మొదటి వస్తుండటంతో భారీ సభ ఏర్పాటు ద్వారా విజయ సంకేతాలు పంపాలనే లక్ష్యంతో ఉన్నారు. ఉమ్మడి జిల్లా నుంచి కార్యకర్తలను ప్రజలను తరలించడానికి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈసభలో సర్పంచులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరే అవకాశాలున్నాయి. ఆదిశగా ఏర్పాట్లు చేస్తున్నారు.

100 కార్లతో భారీ కాన్వాయ్

నాగర్‌కర్నూల్ నుంచి వనపర్తి , పాన్‌గల్ వీపనగండ్ల, పెంట్లవెల్లి మీదగా కొల్లాపూర్ వరకు 100 కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్దఎత్తున వనపర్తిలో కార్యకర్తలు స్వాగతం పలికారు. జూపల్లికి , కాంగ్రెస్‌కు అనుకూలంగా నినాధాలు చేశారు. ఎన్నికలకు ఆరునెలల ముందు కాంగ్రెస్ చేస్తున్న హడావుడి ఆపార్టీకి కొత్త ఊపును తెస్తుందని పలువురు అభిప్రాయ పడ్డారు.



ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై స్పెషల్ డ్రైవ్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు మంగళవారం మహబూబ్ నగర్ టౌన్ ట్రాఫిక్ ఇంచార్జ్ ఎస్సై రమేష్ , ట్రాఫిక్ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మైనర్లు నడుపుతున్న బైకులను ఆపి కౌన్సిలింగ్ ఇచ్చారు. హెల్మెట్ లేనివారికి, ట్రిపుల్ రైడ్ చేసేవారికి ఫైన్, డ్రంక్ డ్రైవ్ చేసినవారిని కోర్ట్ కి పంపించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఆర్ ఎస్ ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఆక్సిడెంట్స్ ఎక్కువ జరుగుతున్నట్లు వారు తెలిపారు. అప్పుడు నడిపే వారి కుటుంబము మరియు అవతల వారి కుటుంబం ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ప్రజలకు సూచించారు,. మైనర్లకు వాహనాలు ఇచ్చి బయటకు పంపకూడదని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో న్యూట్రల్ కేర్ వైద్యం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పేదలకు అతి తక్కువ ఖర్చుతోటే న్యూట్రల్ కేర్ వైద్యం అందిస్తామని డాక్టర్ ప్రియాంక అన్నారు. మంగళవారం సుశ్రుత ప్రజా వైద్యశాలలో న్యూట్రల్ కేర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నేడు ఆరోగ్య జీవితం గడపాలు ఉంటే డాక్టర్ల సూచనలు సలహాలు తప్పక అవసరం ఉంటుందని తెలిపారు. ఐఎంఏ ప్రెసిడెంట్ రామ్మోహన్, హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ ప్రతిభ , మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. న్యూనోటాలజిస్ట్ ప్రియాంక మాట్లాడుతూ మహబూబ్ జిల్లాలో తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఉద్దేశంతో ఈ న్యూట్రల్ కేర్ ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. దీనిని ఉమ్మడి జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని ఆస్పత్రి యాజమాన్యం కోరినారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

16న సాయి చంద్ సంతాప సభ

నవ తెలంగాణ - కందనూలు

ఈ నెల 16తారీఖు ఆదివారంన జెడ్పీ గ్రౌండ్స్ సాయంత్రం 4గంటలకు ప్రముఖ కవి గాయకులు తెలంగాణ రాష్ట్రగిడ్డంగుల సంస్థ చైర్మన్ వేద సాయి చంద్ సంతాప సభ నిర్వస్తున్నామని తెలంగాణ దళిత సమాఖ్య అద్యక్షులు ఎదిరెపల్లి కాశన్న తెలిపారు.ఈ యొక్క సభకు ముఖ్య అతిథులుగా ప్రజాకవి శాసన మండలి సభ్యులు డాక్టర్ గోరటి వెంకన్న ,మరియు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కాశీం,సినీ రచయిత మిట్టపల్లి సురేందర్ హాజరైతారు .సాయిచంద్ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు అతని పాట ద్వారా ఆట ద్వారా సమాజాన్ని చైతన్య పరిచినాడు ప్రజల హృదయాలలో చెరగని ముద్రగా నిలిచినాడు .ఈయొక్క సంతాప సభకు జిల్లాలో వున్న కవులు,కళాకారులు,రచయితలు,మేధావులు,ప్రజాస్వామిక వాదులు,తెలంగాణ వాదులు అభిమానులు సాహితీవేత్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలన్నారు. కార్యక్రమంలో ప్రముఖ కవి వనపట్ల సుబ్బయ్య ,సీనియర్ జర్నలిస్ట్ కందికొండ మెహన్ ,కవులు వహీద్ ఖాన్ ,కల్వకోలు మద్దిలేటి,సీనియర్ నాయకులు దేవరకొండ రాంచంద్రర్ ,కొత్తపల్లి వెంకటయ్య ,యం ఆర్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూట విజయ్ ,ఆదిరాల వెంకటయ్య ఆర్టిసి కార్మికులు నంది పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎం లను పర్మినెంట్ చేయాలి



మహబూబ్ నగర్ : ప్రభుత్వ ప్రజా ఆరోగ్య వ్యవస్థకు పట్టుకొమ్మలైన సెకండ్ ఏఎన్ఎం లను ప్రభుత్వం తక్షణమే పర్మనెంట్ చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎన్ హెచ్ఎం,సెకండ్ ఏఎన్ఎమ్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సెకండ్ ఏఎన్ఎమ్స్‌ను క్రమబద్ధకరించాలని డిమాండ్ తో 48 గంటల సమ్మెలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట సెకండ్ ఏఎన్ఎంలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. కృష్ణకి వినతి పత్రం ఇచ్చారు..ఈ కార్యక్రమంలో జయమ్మ, అన్నపూర్ణ, శోభారాణి, సూర్య కళ, భాగ్యమ్మ, రేణుక, సునీత, నాగమణి,లలిత, గౌరీ, కృష్ణవేణి, వెంకటేశ్వరమ్మ, అరుణ, జ్యోతి ,గిరిజ, కవిత, చిన్నమ్మ, పుష్పలత, ఎల్లమ్మ, మాధవి,గౌసియా బేగం , ఇందిరా, బాలేశ్వరి, రాములమ్మ, యాదమ్మ, సుజాత, సువర్ణ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



మిడ్జిల్ : విద్యార్థులకు మెనూ ప్రకారంగా నాణ్యమైన భోజనాన్ని అందిం చాలని పాఠశాలలో ప్రహరీలో పారిశు భ్రతంగా ఉండాలని తహసీల్దార్ రాజీవ్ రెడ్డి అన్నా రు. మంగళవారం మండలంలోని కస్తూర్బా పాఠశాలను మండల విద్యాధికారి మంజులతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సంపత్తి భోజనం చేశారు. పాఠశాల రికార్డులను హాజరు పట్టికలను ఉపాధ్యాయ సమయపాలన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్లో ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు అర్థమైన రీతిలో విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. క్రమశిక్షణతో కూడిన విద్య నేర్పితే ప్రతి విద్యార్థి కూడా ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అధ్యాపకులు చెప్పే పాఠాలను విద్యార్థులు శ్రద్ధగా విని మంచి మార్కులు సాధించాలని తెలిపారు. పేద విద్యార్థులకు వసతి గృహంలో చదువుకొని ఎంతోమంది ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి లక్ష్మి, హెచ్ఎంలు రవికుమార్ ,సుధాకర్, కస్తూర్బా ప్రత్యేక అధికారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ ఫలాల్లో సమ వాట రావాలి

- మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలు అందరికీ సమానంగా పంచాలని మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి పాతుకుల శ్రీశైలం అన్నారు. అచ్చంపేట మండల మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం హాజీపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి పాతుకుల శ్రీశైలం మాట్లాడుతూ మాలందరికి విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ముందు ఉండాలని, అంబేద్కర్ ఏదైతే కోరిన లక్ష్యాలను అధిగమించేందుకు సమాజంలో అందరూ బాగుండాలని, అదేవిధంగా పిల్లల చదువులలో రాణించాలని ఆయన సూచించారు. అనంతరం మాల మహానాడు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బిజ్జుల ఆనంద్, ఉపాధ్యక్షులుగా సట్టి శంకర్, దాసరి చెన్నయ్య ప్రధాన కార్యదర్శిగా బీస మల్ల మల్లేష్, కార్యదర్శులుగా సామకృష్ణయ్య బొట్ అంకాలు ప్రచార కార్యదర్శి బొడ్డు కేశవులు అధికార ప్రతినిధి నంది కృష్ణ కోశాధికారి రఘుపతి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా బండారి పర్వతాలు ముఖ్య సలహాదారులుగా తగరం శీను కౌన్సిలర్, పాత్కుల శ్యామ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బీసమొల్ల ఆనంద్, మంచాల లక్ష్మీపతి వెనుపోతుల అనిల్ కుమార్, మండలి పుల్లయ్య రాములు పాల్గొన్నారు.

వయోజన విద్య పై శిక్షణ

నవతెలంగాణ -బల్మూరు

మండల మహిళా సమాఖ్య నిర్వహించే వయోజన విద్య కార్యక్రమంలో భాగంగా వివో ఏ లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. 23 గ్రామ పంచాయతీలకు గాను 36 మంది సీసీలను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సిబ్బంది ఆయా గ్రామాల సీసీలు ఉన్నారు.

గౌలీలను బీసీ జాబితాలో చేర్చిన ఘనత మాదే

- లక్ష్మమ్మ దేవాలయం అభివృద్ధి కోసం రూ.45 లక్షల నిధులివి
- పోచమ్మ బోనాల ఉత్సవాలకు హాజరైన మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

హైదరాబాద్ నగరంలో ఉన్న గౌలిగూడ అంటే తెలంగాణ, ఏపీలో తెలియని వారుండరని... కానీ గౌలి కులస్తులకు సమైక్య రాష్ట్రంలో గుర్తింపే కష్టంగా ఉండిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. వందేళ్ల చరిత్ర ఉన్న గౌలి కులస్తులకు బీసీ జాబితాలో చోటు లేక వారి పిల్లలు చదువుకునేందుకు కూడా ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఈ అంశాన్ని తాను అసెంబ్లీలో ప్రస్తావించి... గౌలి కులాన్ని బీసీ జాబితాలో చేర్చేలా ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకుపోయామని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మంగళవారం పోచమ్మ బోనాల ఉత్సవాల సందర్భంగా మంత్రి పాల్గొని హారతులు ఇచ్చారు. రవీంద్ర నగర్, కొత్తగంజ్, కోయిలకొండ ఎక్స్ రోడ్ ,పాత పాలమూరు, బికా రెడ్డి కాలనీలో ఉన్న పోచమ్మ గుళ్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వందల ఏళ్ల చరిత్ర ఉన్న గౌలీ సమాజానికి సమైక్య రాష్ట్రంలో గుర్తింపు లేకపోవడం బాధాకరం అని అన్నారు. తాను మంత్రి అయ్యాక వీరి సమస్యపై ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లి బీసీ జాబితాలో చేర్చామని తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఎంబీసీ కులాలలో ఉన్న గౌలి సమాజానికి ఒక కమ్యూనిటీ భవనాన్ని కూడా నిర్మించినట్లు మంత్రి వెల్లడించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో గౌలి సమాజం ఆధ్వర్యంలో ఉన్న లక్ష్మమ్మ దేవాలయానికి షెడ్డు నిర్మాణం కోసం గతంలోనే నిధులు అందజేశామని తెలిపారు. ప్రస్తుతం దేవాలయం నిర్మాణం మరియు షెడ్ విస్తరణ కోసం రూ.45 లక్షల నిధులను అందజేస్తున్నట్లు వెల్లడించారు. పేద గౌలి కుల ప్రజలకు ఉచితంగా వివాహాలు జరుపుకునేందుకు అవకాశం లభిస్తుందన్నారు. సమైక్య రాష్ట్రంలో గౌలి కులానికి గుర్తింపు లేదని, కనీసం జానెడు జాగా కూడా ఇవ్వలేదని తెలిపారు. అన్ని కులాలు, మతాలకు తమ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తున్నదని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్ కౌన్సిలర్లు గోవిందు, చిన్న, బీఆర్ఎస్ పార్టీ నాయకులు హరి, శంకర్, గౌలి సమాజం నాయకులు గౌలివీరు, కిషోర్, అంబన్, వెంకట్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు ఊడ్చుతూ స్కూల్ స్వీపర్లు నిరసన



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని 16 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేరిన సందర్భంగా మంగళవారం రోడ్లు ఊడ్చి నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడ నాడాలని సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు పి విజయ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1623 కొంతమందికి 4000 మరికొంత మందికి స్కూలు సీపర్లను విభజించు పాలించు అనే పద్ధతుల్లో రాష్ట్ర ప్రభుత్వ చర్యలను ఆయన ఖండించారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వ లెక్కలు ఒక కుటుంబం బతకడానికి కనీస వేతనం 27 వేల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. ఎన్నికల ముందు ప్రస్తుతం మంత్రి శ్రీ శ్రీనివాస్ గౌడ్ , ఈటెల రాజేందర్ , ఎర్రబెల్లి దయాకర్ రావు ,స్కూల్ స్వీపర్ల సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తామని, కనీస వేతన అమలు చేస్తామని చాలాసార్లు స్కూల్ స్వీపర్లకి హామీలు ఇచ్చిన వాటిని అమలు చేయడంలో అధికారులు ప్రజాప్రతినిధులు ఎందుకు చొరవ చూపడం లేదని వారు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3,000 మంది స్కూల్స్ స్వీపర్లు రోడ్లపై కొచ్చి రోడ్లు ఓడిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వంలో చలనం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ స్వీపర్లకి కనీస వేతనం 27 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో చలో ప్రగతి భవనం ముట్టడిస్తామని వారు హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఘటన, జిల్లా కార్యదర్శి చెంద్రయుడు, వనపర్తి జిల్లా అధ్యక్షులు బాల గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్, నారాయణపేట జిల్లా కార్యదర్శి ఆంజనేయులు బాలరాజు, జయమ్మ వెంకటయ్య, రామస్వామి, రామేశ్వరమ్మ, చెన్నయ్య, మన్నెమ్మ ,బుగ్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ దుష్ప్రచారన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూధన్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఉచిత కరెంట్ విషయంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ బిఆర్ఎస్ పార్టీ చేసిన దుష్ప్రచారన్ని తీవ్రంగా ఖండించిన డీసీసీ అధ్యక్షులు జి. మధుసూధన్ రెడ్డి తెలిపారు.. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ అమెరికాలో ఎన్నారైలు అడిగిన పలు ప్రశ్నలకు రేవంత్ రెడ్డి సమాధానం ఇస్తూ తెలంగాణలో 90శాతం రైతులు సన్నచిన్నకారు రైతులే ఉన్నారని తెలిపారని 24 గంటల పేరుతో రైతులను టిఆర్ఎస్ ప్రభుత్వం మభ్య మభ్య పెడు తుందని తెలిపారని అన్నారు. కోతలు లేకుండా రైతులకు ఎనిమిది గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తే బాగుంటుందని మాత్రమే అభిప్రాయం వ్యక్తం చేశారని తెలిపారు తప్ప ఎక్కడ ఉచిత విద్యుత్ ఇవ్వము, ఉచిత విద్యుత్ రద్దు చేస్తామని ఎక్కడ రేవంత్ రెడ్డి చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. రుణమాఫీ అనీ, ఉచిత ఎరువులు అనీ..నమ్మించి మోసం చేసి, తరుగు పేరుమీద రైతులను దోచుకు తింటున్న బిఆర్ఎస్, ఇచ్చిన మాట మీద నిలబడి ఒక్క సంతకంతో రుణమాఫీలు చేసి ఉచిత కరెంటు అందించిన కాంగ్రెస్ ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పథకమే.. ఉచిత విద్యుత్ కు పేటెంట్ హక్కు కాంగ్రెస్ కే ఉందన్నారు, కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ హామీకి కట్టుబడి ఉందన్నారు, రైతులను తప్పు దోవ పట్టించడానికే కేటీఆర్, బీఆర్ఎస్ ఇలాంటి చీప్ పాలిటిక్స్ చేస్తున్నాయని, బీఆర్ఎస్ ఎన్ని కుయుక్తులు పన్నినా తెలంగాణ లో రైతులు బీఆర్ఎస్ పార్టీని నమ్మరని స్పష్టం చేశారు.

6వ రోజుకు చేరిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

న్యాయమైన తమ డిమాండ్లను పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 6వ రోజుకు చేరింది. మంగళవారం భూత్పూర్, అడ్డాకుల మూసాపేట మండల కేంద్రాల్లో జరుగుతున్న గ్రామపంచాయతీ సమ్మెను సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. కురుమూర్తి సందర్శించారు.ఈ సందర్భంగా కురుమూర్తి మాట్లాడుతూ నేటికీ సమ్మె 6 రోజులకు చేరుకున్నది. ఈ సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులు పెట్టిన డిమాండ్స్ పరిష్కరించి విరమింపజేయాలని కోరారు. భూత్పూర్‌లో సమ్మె శిబిరానికి విచ్చేసి బీఎస్పీ దేవకద్ర నియోజకవర్గ ఇంచార్జి బాలరాజు,భూత్పూర్ మండల అధ్యక్షులు నరసింహ,లింగగళ్ల రవికుమార్,రవీందర్ మద్దతు ఇచ్చి మాట్లాడారు.బిఎస్పి నాయకులు కార్మికు లందరికి మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ అధ్యక్ష కార్యదర్శులు ఏ. మైబు, జి. నారాయణ మూసాపేట్ అధ్యక్ష కార్యద ర్శులు మధు,బాలనరసింహ, హనుమంతు, అడ్డాకుల అధ్యక్ష కార్యదర్శులు రవి సాగర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మిడ్జిల్ : గత ఆరు రోజుల నుండి గ్రామపంచాయతీలు సమ్మె చేస్తున్న పట్టించు కోవడంలేదని నిరుపేదలైన గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా కృషి చేయాలని పంచాయతీ వర్కర్ల సంఘం మండల అధ్యక్షులు జంగయ్య అన్నారు. సమ్మెలో భాగంగా ఆరో రోజు మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్లు బాలస్వామి, శ్రీను, పెంటయ్య ,ఉషయ్య అచ్చలయ్య నారాయణరెడ్డి, సాయి ,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావమ్ నగర్ కాలనీ బోనాల ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేషధారణతో బోనం ను నెత్తిన పెట్టుకొని నృత్యాలు చేశారు.

తిమ్మాజీపేట : మండల కేంద్రంలో కోట మైసమ్మ బోనాల పండుగను మహిళలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను సుందరంగా అలంకరించుకొని ర్యాలీగా రచ్చబండ నుంచి ఊరికి చివర్లో ఉన్న కోటా మైసమ్మ ఆలయం దగ్గరికి వెళ్లి ప్రదక్షిణలు నిర్వహించారు. గ్రామ యువకుడు పోతురాజు వేషధారణతో బోనం ను నెత్తిన పెట్టుకొని నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంపిటిసి మార్కెట్ డైరెక్టర్ గ్రామ మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

కోడేరు : రైతులు విత్తనాలు విత్తె సమయంలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆర్. శ్రీరామ్ అన్నారు. వర్షా కాలం సీజన్ కావడంతో రైతులు వ్యవసాయ సాగు విధానంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అలాగే విత్తనాలు కొనే సమయంలో సరైన లేబుల్ చూసి రైతులు మోసపోకుండా విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. అదేవిధంగా కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన అర్హత ఉన్న రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.18 నుండి 59 సంవత్సరాల వయసు గల రైతులు రైతు బీమాకు అర్హులని తెలిపారు. రైతులు స్వయంగా వచ్చి దరఖాస్తు ఫారం పట్టాదారు పాస్ బుక్కు రైతు ఆధార్ కార్డు కాపీ నామిని ఆధార్ కార్డు కాపీ ఇచ్చి తమ పేరును నమోదు చేయించు కోవాలన్నారు.

లక్ష ఆర్థిక సహాయం అందించాలని మంత్రికి వినతి

వనపర్తి : బీసీ కార్పొరేషన్ కింద అప్లై చేసుకున్న నాయీ బ్రాహ్మణులందరికీ లక్ష ఆర్థిక సహాయం అందించాలని తెలంగాణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణులు మంత్రి నిరంజన్ రెడ్డిని కోరారు. మంగళవారం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని మంగళవారం కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు అశ్విని రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు మాందాపురం కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సదుర్ల నాగరాజులు మాట్లాడుతూ బ్రాహ్మణ కులవృత్తిపై జీవో కల్పించాలని కోరారు. 18 సంవత్సరముల నుంచి 50 సంవత్సరాల వారికి ఉచిత బీమా పథకం కల్పించాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణులకు కమ్యూనిటీ హాల్ భవనాన్ని నిర్మించాలన్నారు. 50ఏళ్ల నిండిన నాయీ బ్రాహ్మణునికి పింఛన్ ఇవ్వాలని కోరారు. అనంతరం తాహసీల్దార్, కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం వనపర్తి పట్టణ అధ్యక్షులు పూడూరు మోహన్, టౌన్ గౌరవ అధ్యక్షులు సదుర్ల రామస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు సదుర్ల ఆనంద్, జిల్లా కోశాధికారి పుల్లూరు విశ్వనాథం, ఆర్గనైజర్ కార్యదర్శి మహలంక రవి శేఖర్, జిల్లా సంయుక్త కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



కొత్తకోట : మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సి పల్ కార్మికులు కొత్తకోట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు జరగబోయే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు కే వెంకటయ్య, ఆనంద్, రాజు, జే కురుమన్న, డేవిడ్, లక్ష్మీ, మన్నెమ్మ, సరళ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో స్త్రీ, పురుషులు సమానం

- జెడ్పీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి



వనపర్తి : ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో స్త్రీ పురుషులు సమానంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు డాక్టర్లు, ఎ.ఎన్.ఎం. లు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తో ఏర్పాటు చేసిన భారీ ర్యాలీనీ జెడ్పీ చైర్మన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారిన వాతావరణ పరిస్థితుల్లో అత్యధిక ప్రాధాన్యం ఆరోగ్యంపై ఉందని, ఎక్కడికెళ్లినా ముందుగా చర్చించుకునే అంశాలు ఆరోగ్యానికి సంబంధించినవి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీట వేసిందన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు ఆరోగ్యంగా పుడతారని, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఒకరు ఇద్దరు కంటే ఎక్కువ సంతానం ఉండటం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతాయని అందుకే జనాభా నియంత్రణ ఎంతో అవసరమని అన్నారు. జిల్లా వైద్య శాఖలో అనేక మంది వైద్యులు, ఆయుష్ డాక్టర్లు నియమించబడ్డారని జిల్లా ప్రజలు వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్, వాకిటి శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రవిశంకర్, డాక్టర్లు, ఆయుష్ డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పీపనగండ్లలో..



పీపనగండ్ల : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్య అధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించి అధిక జనాభా వల్ల కలిగే అనర్థాలు, చిన్న కుటుంబం పట్ల ఉండే లాభాలను వివరించారు. చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అని ఇద్దరు పిల్లలు ఇంటికి వెలుగు అని, ప్రజలంతా సంతానం నిరోధక పద్ధతుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ అధ్యాపక బృందం, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన


ఆత్మకూరులో..

కొత్తకోట : మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మంగళవారం ముఖ్యాతిథులుగా హాజరై ప్రారంభించారు. ముందుగా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో 20లక్షలతో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాయిని పెట్ గ్రామంలో తండా వరకు రూ.2కోట్ల 50లక్షలతో బీటీ రోడ్‌కు శంకుస్థాపన చేశారు. రాయిని పెట్ గ్రామానికి చెందిన అరుణ 8వేలు, సంకిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన గంగన్నకు 16వేలు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైన చెక్కులను భాదితులకు ఎమ్మెల్యే అందజేశారు. అదేవిధంగా మిరాసిపల్లి గ్రామంలో 20లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనానికి, తాపీ కార్మికుల భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను ఖండిస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఆ తర్వాత రోడ్ ప్రమాదంలో గాయపడిన రాములు, వెంకటయ్యలను ఎమ్మెల్యే పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సత్యహళ్లి గ్రామంలో రూ.20లక్షలతో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన, ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని 2వ, 5వ వార్డ్ లలో హైమ్యాక్స్ లైట్లను ప్రారంభించారు. 4వ వార్డ్ లోని బాలాజీ నగర్ లో 20 లక్షలతో నూతన హెల్త్ సబ్ సెంటర్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో 24గంటల కరెంట్ ఇస్తుంది ఏకైక రాష్టం తెలంగాణ అని అన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి మనం అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ ఛైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్,డీసీసీబీ డైరెక్టర్ కొట్టం వంశిధర్ రెడ్డి, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, నాయకులు భీమ్ రెడ్డి, బాలనారాయణ, వెంకటేశ్వర్ రెడ్డి, మిషేక్, అయ్యన్న, సుభాష్, శ్రీనుజి, రవీందర్ రెడ్డి, ఖజమైనోద్దీన్, తిరుపతయ్య, నెహ్రూ, శ్రీనివాసులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : అమర చింత పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే చిట్టెం రామ్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. మొదట పట్టణంలోని యాదవ సోదరులకు శ్రీకృష్ణ యాదవ్ సంఘానికి సీడీపీ నిధుల నుంచి నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఐదు లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన ముస్లిం, మైనార్టీ సోదరుల దుకాణాల సముదాయానికి ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో మునిసిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ ,మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజా ,బిఆర్ఎస్ నాయకులు రమేష్,ఎస్.ఏ.రాజు, బాల్ రే,రఫీ, మరియు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పూరి గుడిసె దగ్ధం

పీపనగండ్ల : విద్యుదాఘాతంతో పూరి గుడిసె దగ్ధమైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని గోపాల్దిన్నె గ్రామంలో గ్రామానికి చెందిన మిట్ట కడుపుల, బక్కన్న పూరిగుడిసె విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో గుడిసె పూర్తిగా కాలిపోవడం జరిగిందని బాధితుడు పేర్కొన్నాడు. గుడిసెలో బియ్యంతో పాటు వంటసామాగ్రి , ఫర్నిచర్ , దుస్తులు, విలువైన డాక్యుమెంట్స్, 1,50,000 పూర్తిగా కాలిపోవడం జరిగిందని బాధితుడు ఆరోపించారు. ప్రభుత్వపరంగా తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

అభివృద్ధి పనుల వేగం పెంచాలి : కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి

జిల్లాలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులలో వేగం పెంచాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని ఇంజినీరింగ్ అధికారులతో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు , నిర్మాణాల పురోభివృద్ధి పై సమీక్ష నిర్వహించారు. మన ఊరు మన బడి, హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనులు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, వెజ్ నాన్ వెజ్ సమీకృత మార్కెట్ నిర్మాణ పనుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన ఊరు మనబడి పనులపై సమీక్షిస్తూ మొదటి విడతలో చేపట్టిన పాఠశాలల నిర్మాణ పనులు, మరమ్మతులు జూలై మాసాంతం వరకు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మన ఊరు మన బడి లో ఉపాధి హామీకి సంబంధించిన పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు.హెల్త్ సబ్ సెంటర్ల పై సమీక్షిస్తూ సబ్ సెంటర్ల నిర్మాణానికి సరిపడ నిధులు అందుబాటులో ఉన్నాయని, సాధ్యమైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో ఏర్పాటు చేస్తున్న సబ్ సెంటర్ల నిర్మాణ పనులలో నాణ్యత ఏమాత్రం తగ్గిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి సబ్ సెంటర్‌కు జియో ట్యాగింగ్ చేయించి నాణ్యత ప్రమాణాల సర్వే చేయిస్తానని, ఎక్కడైనా నాణ్యత ప్రమాణాలు పాటించలేదని తెలిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ పక్కా భవనం ఉండాలని, నూతనంగా ఏర్పడిన ప్రతి తండా పంచాయతీలో గ్రామ పంచాయతీ భవనం ఉండాలన్నారు. ఎక్కడైనా స్థలం సమస్య ఉంటే వాటి వివరాలు ఇవ్వాలని తాహసీల్దార్‌ల ద్వారా స్థలం గుర్తి ంచి అప్పగించడం జరుగుతుందన్నారు. పెబ్బేర్, ఆత్మకూర్, అమరచింతలో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ సముదాయ భవనాలు త్వరగా పూర్తి చేసి వనపర్తి పట్టణంలో మరో సమీకృత మార్కెట్ సముదాయ భవనానికి ఏర్పాట్లు చేయాలని పబ్లిక్ హెల్త్ కార్య నిర్వాహక ఇంజినీర్ విజయ్‌భాస్కర్‌ను ఆదేశించారు. సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈ. ఈ విజయ్ భాస్కర్, పంచాయతీ రాజ్ ఈ. ఈ. మల్లయ్య, డీ.ఈ.లు, ఏ. ఈ లు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే

చిన్నంబావి : గ్రామాల అభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దదగడ గ్రామంలో మంగళవారం కొల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఇల్లు లేని వారికి 91ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద దగడ గ్రామంలో చాలా కాలం నుంచి పెండింగ్ ఉన్న ఇళ్ల స్థలాలను గ్రామ కార్యకర్త లు విముక్తి కలిగించారని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి వారికి పట్టాల పంపిణీ చేస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి రాష్ట్రంలో , నియోజకవర్గాలలో అభివృద్ధి వైపు నడిపించడానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పెద్దదగడ గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులను అభివృద్ధిలోకి తీసుకొస్తామని అన్నారు. గ్రామంలోని పురాతనమైన చరిత్ర కలిగిన తిరుమలనాథ స్వామి ఆలయాన్ని అభివృద్ధికి కోటి రూపాయలు మంజూరు చేయిస్తానని వెల్లడించారు. అదేవిధంగా గ్రామంలోని సీసీరోడ్లు, డ్రైనేజీ కాలువలతో పాటు గ్రామంలో ప్రతి అభివృద్ధి పనికి అటంకం లేకుండా అడిగిన వెంటనే పనులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తానని అన్నారు. అలాగే పోడు భూములకు సంబంధించిన పట్టాల పంపిణీ కార్యక్రమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, జెడ్పీటీసీ వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ నరసింహారెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజ్జ ఈదన్న యాదవ్, సర్పంచుల అధ్యక్షుడు పల్లె. మద్దిలేటి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు తగరం .లక్ష్మి కురుమయ్య, పెద్దమారు సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, అమ్మాయి పల్లి సర్పంచ్ చక్రధర్ గౌడ్, పెద్దదగడ సర్పంచ్ సురేందర్ సింగ్, ఎంపీటీసీ పుష్పవతి వెంకటేష్, వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీలు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శ్రీ రెడ్డి, చిదంబరెడ్డి , కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఆకాశానికి తాకిన అవినీతి పాలన

- వనపర్తిలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు



వనపర్తి : రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి రాక్షస, దుర్మార్గ కుటుంబ పాలన అవినీతి ఆకాశానికి తాకిందని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఘాటుగా విమర్శించారు. హైదరాబాద్ నుంచి జడ్చర్ల , ఘణపురం వనపర్తి మీదుగా కొల్లాపూర్ కు బయలుదేరిన జూపల్లి కృష్ణారావు భారీగా చేపట్టిన కార్ల కాన్వాయ్ కి వనపర్తి వ్యవసాయ మార్కెట్ చిట్యాల దగ్గర వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు, పార్టీలో చేరబోతున్న మెగా రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆగి బాబాసాహెబ్ అంబేద్కర్ కు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిద్ధించడానికి అనుమతినిచ్చి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి ఆమెకు బహుమతిగా నివ్వాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అవినీతి అక్రమాలతో కుటుంబ పాలనతో నడుస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. అవినీతి, దుర్మార్గం, రాక్షసత్వ పాలనను బొంద పెట్టేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఒక్క క్షణం కూడా పాలించే నైతిక హక్కు కేసీఆర్ కుటుంబానికి లేదని ఘాటుగా విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకోవడం కోసం ఊసరవెల్లిలా రంగులు మారుస్తూ స్వలాభం కోసం పథకాలను తీసుకొస్తూ అధికారంలోకి రావాలని చూస్తున్నారని, రాష్ట్ర ప్రజలు పాతాళంలోకి పాతి పెడతారన్న సంగతి గుర్తుంచు కోవాలని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజలు లేరు, ప్రజాస్వామ్యం లేదు, ఎమ్మెల్యేలు, మంత్రులు ఎవరూలేరని 'నేనే మంత్రి నేనే రాజు ' అన్నట్లు కేసిఆర్ వ్యవహరిస్తున్నారన్నారు. కొల్లాపూర్ ప్రాంతంలో ఈ నెల 20వ తేదీన చేపట్టనున్న " పాలమూరు ప్రజాబేరి" బహిరంగ సభకు వనపర్తి జిల్లా ప్రజలు లక్ష మందికి పైగా హాజరుకావాలని కోరారు. అదే వేదికపై తనతోపాటు నాగర్ కర్నూల్ దామోదర్ రెడ్డి, వనపర్తి జిల్లా నుంచి పెద్దమందడి ఎంపీపీ మెగా రెడ్డి, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎంతోమంది బీఆర్ఎస్ నుంచి వ్యతిరేకత పై బయటికి వచ్చిన నాయకులంతా కాంగ్రెస్లో చేరబోతున్నారని స్పష్టం చేశారు.

ఘనంగా పోచమ్మ బోనాలు


ఆత్మకూర్‌లో..

ఆత్మకూర్ : ఆత్మకూరు, ,అమరచింత పట్టణాలతోపాటు మండలాలలోని వివిధ గ్రామాలలో మంగళవారం పోచమ్మ బోనాల పండు గను ఘనంగా నిర్వహి ంచారు. పోచమ్మ పండుగ సందర్భంగా అయా పట్టణ, గ్రామాలలోని పోచమ్మ దేవాలయాలకు బోట్ల కుండలతో బయలుదేరి, మొక్కులు చెల్లించుకున్నారు.. ఆత్మకూరు పట్టణంలో పోచమ్మ దేవాలయానికి ఆత్మకూరు సివిల్ జడ్జీ శిరీష సందర్శించుకున్నారు. సాయంత్రం చిట్టెం రామ్మోహన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారుల కోరిక మేరకు ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ ,మున్సిపల్ కౌన్సిలర్ పోషన్న ,మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్ ,పీఏసీఎస్. అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి ,లక్ష్మీకాంత్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు రవికుమార్ యాదవ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రియాజ్ అలీ, గడ్డమీద శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట : మండలంలోని అప్పరాల గ్రామంలో మంగళవారం పోషమ్మకు బోనాలు సమర్పించే పండుగను గ్రామస్తులుఘనంగా జరుపుకున్నారు. పోషమ్మకు ఇష్టమైన నైవేద్యం తయారు చేసి బోనం కుండలో వండుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కొందరు మేకలను, కోళ్లను అమ్మవారికి బలిచ్చారు. ఆడపడుచులు కొత్త దుస్తులు, బంగారు ఆభరణాలు ధరించుకొని అలంకరణతో బోనాలు ఎత్తుకొని బయలుదేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ


కొత్తకోటలో..


రేవల్లిలో..

రేవల్లి: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ అధ్యక్షుడు అరుణ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆరు రోజులుగా కొనసాగిస్తున్న "జీపి కార్మికుల" సమ్మెలో పాల్గొని ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. సమ్మెను అడ్డుకోవడానికి సర్పంచులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీలు అన్ని రకాల ప్రయత్నాలు అడ్డుపడుతున్నారని తెలిపారు. మమ్మల్ని అడ్డుపడకంటే ముందు మీ చుట్టూ ఉండే ఆ పరిశుభ్రత ఎలా ఉందో చూడండి, జనాలు పరిశుభ్రంగా ఉండి ఆరోగ్యంగా ఉండాలని మేము ఎంత మురికి పనులు చేస్తాం అది మీకు కనిపించడం లేదా.. పని చేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచి ప్రభుత్వ అధికారులుగా గుర్తించాలని కోరారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతి

కొత్తకోట : తెలంగాణా గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ సీఐటీయూ, ఐఎఫ్‌టీయూల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె మంగళవారం ఆరోరోజు సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, ఐఎఫ్ టీయూ జిల్లా కోశాధికారి రాజు మాట్లాడుతూ కార్మికుల జీతాలు జీవో నెంబర్ 60 ప్రకారం పెంచాలని, సిబ్బందిని పర్మినెంట్ చేసి ప్రభుత్వం ట్రెజరీల ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. సమస్యలు పరిష్కరించే వరకు దీక్ష కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కరీం, భాస్కర్, నిరంజన్, నగేష్, గుండెల రాములు, గోపాల్, శివ, రాములు, అశోక్, తిరుపతి, మేరమ్మ, విరమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చొని నిరసన..

వనపర్తి : తమ సమస్యలను పరిష్కరించాలంటూ చేపట్టిన నిరసనలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులు మంగళవారం మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు , జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ , జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు పాల్గొని ప్రసంగించారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.వనపర్తి మండల గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొన్నారు. పెద్దగూడెం నుండి శ్రీను చందాపురం గ్రామం నుండి రామచంద్రయ్యపేట నుండి రాజు సవాయిగూడెం నుండి పెంటయ్య నాగమ్మ తాండ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.


వనపర్తిలో..

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు : ఎస్పీ



పెద్దమందడి : నేరాల నిర్మలనకు, శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ రక్షిత కే.మూర్తి అన్నారు. మంగళవారం పెద్దమందడి మండలంలోని జంగమయ్యపల్లి, బలిజపల్లి గ్రామాల ప్రజలు నేను సైతంలో భాగంగా తమ స్వంత నిధులతో తమ తమ గ్రామాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సీసీటీవీ కెమెరాలు జంగమయ్యపల్లి నందు 13 కెమెరాలు, బలిజపల్లి నందు 12 కెమెరాలనుఎస్పీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ మాట్లా డుతూ నేరాల నిర్మూలనకు సీసీ కెమెరాలు ఎంతో సహకరిస్తాయని, ప్రజల రక్షణ, భద్రత, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం, ఎవరైనా కొత్త వ్యక్తులు గాని, నేరస్తులను గుర్తించడం కొరకు తోడ్పడతాయని మరియు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే గుర్తించి, వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. వాహనాల సంబందించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి అన్నారు. ప్రజల శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గో ప్యంగా ఉంచబడతాయన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు కార్యక్రమంలో భాగంగానే ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని,ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. గ్రామంలోసీసీ కెమెరాల ఏర్పా టుకు ప్రజలు ముందుకు రావడం గొప్ప విషయమని అన్నా రు. తమ తమ గ్రామాల స్వీయ రక్షణలో ప్రజలు భాగ స్వాములు కావాలని నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరి ంత రక్షణ కల్పించవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్లు జయంతి, సతీష్ ఎంపీటీసీ గిరమ్మ ఉప సర్పంచ్లు శ్రీనివాస్ యాదవ్, నాగేష్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సంజీవరెడ్డి, బలిజపల్లి జంగమయ్యపల్లి గ్రామస్తులు. కొండల్. రఘు తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ కాలుకు సాయం చేస్తా : ఎమ్మెల్యే

కొత్తకోట : ప్రమాదంలో కాలు పోగొట్టుకున్న వెంకటేష్‌కు కృత్రిమ కాలు ఏర్పాటుకు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా సాయం చేస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ గాయపడి కాలు కోల్పోయి చికిత్స పొందుతున్నా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కృత్రిమ కాలు కోసం ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా సహాయం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ శేఖర్ గౌడ్, రవీందర్ గౌడ్, శ్రీనివాసులు, రమేష్ రెడ్డి, బక్క గోవర్ధన్, హెూటల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా కోసం నమోదు చేసుకోవాలి

పీపనగండ్ల : 2022 ఆగస్టు తర్వాత నుంచి 2023 జూన్ 18 తేదీ వరకు కొత్తపట్టదారి పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి డాకేశ్వర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు బీమా కోసం 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వారు పట్టాదారు పాసుపుస్తకం రైతు, నామినీ ఆధార్ కార్డులు ,నామినీ బ్యాంకు ఖాతా జిరాక్స్ పత్రాలతో రైతు బీమా అప్లికేషన్ పూర్తిచేసి పత్రాలను జత చేసి ఏఏ క్లస్టర్ ఉండే ఏఈఓ లకు ఇవ్వగలరని ఏవో కోరారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలి

• తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్ద ముదునూరు గ్రామంలో గత 20 సంవత్సరాల క్రితం గుడిసెలు వేసుకున్నారని వారికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 356 సర్వే నెంబర్లో20 ఏళ్ల క్రితం ఒక్కొక్కరు 120 గజాల చొప్పున దాదాపు 20 మంది అనేక కులాలకు సంబంధించిన పేద ప్రజలు గుడిసెలు వేసుకున్నారని అందులో కొంతమంది బేస్మెంట్ కూడా కట్టుకున్నారని వారు గ్రామపంచాయతీకి ఇంటి టాక్స్ నల్ల బిల్లులు కరెంట్ బిల్లులు కూడా చెల్లిస్తున్నారని అన్నారు వారికి ప్రభుత్వం వెంటనే జిల్లా పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు గుడిసెలు వేసుకున్న వారికి ప్రభుత్వం ఇస్తానన్న 3 లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని కోరారు రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించి వారికి వెంటనే న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా కోశాధికారి అశోక్ నాగ శేషు తిరుపతయ్య రాములు మశన్న గోవిందమ్మ ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు



సమగ్ర శిక్ష అభియాన్ పోస్టుల కౌన్సెలింగ్ పూర్తి

కందనూలు : విద్యాశాఖలో పెండింగ్‌లోని 21 సమగ్రశిక్షా అభియాన్ పోస్టుల భర్తీకి మంగళవారం కలెక్టరేట్లోని డిఈవో కార్యాలయంలో జడ్పిసిఓ ఉష, డీఈఓ గోవిందరాజులు కౌన్సిలింగ్ నిర్వహించి నియామక పత్రాలను అందజేశారు.రాష్ట్ర విద్యాశాఖ అనివార్య కారణాలతో ఈ నియమాక ప్రక్రియను నిలిపివేసింది. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో ని 21 పోస్టులకు సంబంధించిన 17 మంది అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి జిల్లా కలెక్టర్ ఆమోదంతో నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ నూరుద్దీన్, కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ మురళీధర్ రెడ్డి, జడ్పీ సూపరిండెంట్ యూసుఫ్, సెక్షన్ క్లబ్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ నోట్ బుక్స్ పంపిణీ

తిమ్మాజిపేట : మండలంలోని ఆవంచ గ్రామంలో ఉన్న జి.పి.ఎస్ పాఠశాల, సి.పి.ఎస్.పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ చైర్మన్ వసుదేవ్ ఆధ్వర్యంలో సుమారు 40,000 విలువచేసే నోట్బుక్స్, స్టేషనరీ సామాగ్రిని, పలకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులు పూర్ణచందర్ శేషగిరిరావు జోసెఫ్ పోతిరెడ్డి గ్రామ సర్పంచ్ అజయ్ కుమార్ ఎంపీటీసీ శారద ప్రధా నోపాధ్యాయులు నరేందర్ ప్రశాంత్ కుమార్ ఉపాధ్యాయులు విద్యా కమిటీ చైర్మన్ లు గ్రామ ప్రజలు యువ జాగృతి ఫౌండేషన్ చైర్మన్ సభ్యులు వున్నారు.

గోరింటాకు సంబురాలు

అచ్చంపేట రూరల్ : ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని అచ్చంపేట వేలమ సంఘం మహిళలు సోమవారం గోరింటాకు సంబురాలు నిర్వహించారు. ఆషాడంలో గోరింటాకు విశిష్టతను తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మహిళలు తెలిపారు. సాంప్రదాయ పూజలు నిర్వహించి పాటలు పాడుతూ మహిళలందరూ ఒక దగ్గరికి చేరి గోరింటాకు వేడుకలు పాల్గొన్నారు. కార్యక్రమంలో వెలమ మహిళలు సుమతి, సాధన మౌనిక హైమావతి శశికళ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని జంతువు దాడిలో గేదె దూడ మృతి..

వెల్దండ : మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన కదారి పెద్దయ్యకు చెందిన గేదె దూడ ను ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని జంతు వులు దాడి చేశాయి. రోజు మాదిరిగానే తన వ్యవసాయ పొలంలో తనకున్న గేదల ను ఉంచి సోమవారం ఉదయం పాలు పితికేందుకు వ్యవసాయ పొలానికి వెళ్ళాడు. కట్టివేసిన సంవత్సరం వయసు గల గేదె దూడ రైతు వెళ్లే సరికి జంతువు దాడిలో మృతి చెందింది. అడవి జంతువు మృతి చెందిన గేదె దూడకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని జిడిపిహెచ్ఎస్ పాఠశాలలో 2002- 2003 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.గురువులైన పోషన్న , హమదుస్సేన్, ఉపాధ్యాయులకు తీపి గుర్తుగా మెమెంటోలు ఇచ్చి, పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కృష్ణంరాజు, రాఘవేందర్ ,కర్ణాకర్ నరసింహ, చాంద్ పాషా, సత్యం, వికారుద్దీన్, చంద్రశేఖర్, వెంకటస్వామి, నరసింహ, పరశురాముడు, స్వామినాత్, రాముడు ,చంద్రశేఖర్ రెడ్డి ,శశిధర్ యాదవ్, నరేష్, శంకర్ గౌడ్, కృష్ణయ్య సుమతి, శమామ్ అక్తర్, అపర్ణ ,శిరీష ,సుజాత, శారద ఉన్నారు.

ఇంటింటికీ టీడీపీ

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల పరిధిలోని కుడికిల్ల గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా కొల్లాపూర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డా" పగిడాల శ్రీనివాస్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికి టీడీపీ కార్యకర్తల ద్వారా గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని నమోదు చేసుకొని రాబోయే ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే అన్ని సమస్యలకు పరిష్కార దిశగా కృషి చేస్తానని వారు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

ఎల్ఓసి అందజేత

కందనూలు : నాగర్ కర్నూల్ మండలంలోని మంతటి గ్రామానికి చెందిన పాదాల హుస్సేన్ గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు,వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో, గౌరవ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి లెటర్ మంజూరు చేయించి, మంగళవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. నాగర్ కర్నూల్ మండలంలోని చందుబట్ల గ్రామానికి చెందిన రాములమ్మ గత కొన్ని రోజులుగా బోన్ కాన్సర్ సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు,వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రి లో ఆమెకు మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2 లక్షల రూపాయల ఎల్ఓసి లెటర్ మంజూరు చేయించి, మంగళవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు,ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, పాల్గొన్నారు..

అర్హులైన వారందరికీ దళిత బంధు అమలు చేయాలి

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ కి దళిత హక్కుల పోరాట సమితి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి గారు దళిత సమస్యల పైన వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అవుట వెంకటస్వామి, మారేడు శివశంకర్, కేసు మల్ల సురేష్, బండి శ్రీను, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణ చాల ముఖ్యం

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఏఎస్ఐ చంద్రయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు స్మార్ట్ ఫోన్ లో ఏది పడితే అది లింకును ఓపెన్ చేయొద్దని, సంబంధం లేని లింకుల తెరువొద్దు అని ఒకవేళ మీరు లింకు ఓపెన్ చేసినట్లయితే మీరు మోసపోతారని ఆయన విద్యార్థులకు సూచించారు. ఏదైనా మోసం జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బలరామకృష్ణారావ్, పాల్గొన్నారు.

పాత పెన్షన్ సాధనకోసం పోస్టర్లు విడుదల

బల్మూరు :మండలంలోని అన్ని కార్యాలయాలు ప్రాథమిక ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలో పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలంటూ టి ఎస్ సి పి ఎస్ ఇ యు జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర కార్యక్ర మానికి సంబంధించిన పోస్టర్ల ఆవిష్కరణ ఆవిష్కరించారు. జూలై 17న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో హరికృష్ణ చందర్ ,బాబురావు ,లక్ష్మణ్, గోపి మహేష్, శ్రీను ,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నగదు పురస్కారాలు అందజేత..

వెల్దండ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలలలో విద్యాభ్యాసం చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచి , ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని ,విద్యార్థులకు క్లాస్మేట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాస రాఘవేందర్ చేతిమీదుగా ప్రతిభ నగదు పురస్కారాలు అందజేశారు.అనంతరం మండల క్లాస్మేట్స్ క్లబ్ అధ్యక్షుడు పూరి రమేష్ ను శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎల్ ఎస్ నూడల్ ఆఫీసర్ నరసింహా , హెచ్ ఎం అంజయ్య , రాజశేఖర్ రెడ్డి , జైపాల్ రెడ్డి ,రాజేందర్ రెడ్డి , శోభన్ బాబు , శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

జనాభాను నియంత్రించకపోతే అనర్థాలే

• అదనపు కలెక్టర్ ఎస్ మోతి లాల్

నవ తెలంగాణ కందనూలు / అచ్చంపేట రూరల్

జనాభాను నియంత్రించకపోతే అన్ని అనర్థాలే జరుగుతాయని అదనపు కలెక్టర్ సభావట్ మోతిలాల్ అన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని నాగర్ కర్నూలు జిల్లా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ డీఎంహెచ్వో సుధాకర్ లాల్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది పాఠశాల విద్యార్థులు వైద్య ఆరోగ్య సిబ్బంది డిప్యూటీ డిఎంహెచ్వోలు ప్రోగ్రాం అధికారులు వైద్య సిబ్బంది ఆశలు పాల్గొని ర్యాలీని పాఠశాల నుండి అంబేద్కర్ చౌక్ మీదుగా ర్యాలీని నిర్వహించినారు. ఈ సందర్భంగా నూతన కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సభలో అదనపు కలెక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ.. జనాభా పెరగడం వల్ల ఆహారం, ఆవాసం, ఆరోగ్యం, విద్య, ఉపాధి తదితర ప్రజా అవసరాలు కొరతకు గురి అవుతాయన్నారు. అడిషనల్ కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి జనాభా నియంత్రణలో కృషి చేసినటువంటి ప్రతిభ కనబరిచిన సిబ్బందికి అవార్డులను మోతిలాల్ చేతుల మీదుగా అవార్డులను డాక్టర్ సుప్రియ గైనకాలజిస్ట్ శ్రీమతి నాగరత్నమ్మ శ్రీమతి యశోద బిబి ఆశ గార్లకు సర్టిఫికెట్లను మెమెంటోలను అందజేశారు . అవలంబించినందుకు నగదు రూపాయలు వెయ్యి అందజేశారు. అదే విధంగా శ్రీలతఅయ్యో సీడీ తాత్కాలిక నియంత్రణ పద్ధతులు వాడినందుకు గాను వెయ్యి రూపాయలు నగదు అందజేశారు. అదేవిధంగా ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రతిభ కనపరిచిన శ్రీ డాక్టర్ వెంకట దాసు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గారికి శ్రీ కృష్ణమోహన్ ప్రోగ్రాం అధికారి గారికి శివ కుమార్ అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారి గారికి మెమెంటోలను సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ లాల్ ,మోతిలాల్ అడిషనల్ కలెక్టర్ ,డాక్టర్ వెంకట దాసు డాక్టర్ రవికుమార్ ,డాక్టర్ కృష్ణమోహన్ ప్రోగ్రాం అధికారులు టి నరసింహ, మీడియా అధికారి శివకుమార్ రేనయ్య, బంగారయ్య, విజయ్ కుమార్ ,ప్రమీల, ప్రవళిక, వైద్య సిబ్బంది,రమేష్, శ్రీనివాస్, ఆశాలు కార్యక్రమములో డా. భూపాల్, డివిజన్ ఉప మలేరియా అధికారి అశోక్ ప్రసాద్. హెల్త్ ఎడ్యుకేటర్ ఓ. శ్రీను, సి హెచ్ ఓ. సుగుణ బాయి,



కమల, శాంత, హన్మంతు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలకపల్లి : అధిక జనాభా దేశ ప్రగతికి అవరోధమని నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ అన్నారు మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే సుధాకర్ లాల్ పాల్గొని మాట్లాడుతూ అధిక జనాభా దేశ ప్రగతికి అవరోధమని, అందుకే కుటుంబ నియంత్రణ కుటుంబ పాటించాలని బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించినట్లయితే తల్లితోపాటు పుట్టిన పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో గ్రామాలలో దోమకాటు వ్యాధులు, అంటూ వ్యాధులు ప్రబలకుండా సిబ్బంది అప్రమత్తంగా అందుబాటులో ఉండాలని, గ్రామీణ ప్రాంత ప్రజలకు క్షేత్రస్థాయిలో సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సంధ్యారెడ్డి, డాక్టర్ భాను ప్రకాష్, హెచ్ ఈ ఒ పసియోద్దీన్, పి హెచ్ ఎన్ వజ్రమ్మ సూపర్వైజర్లు వీరు పాల్, లక్ష్మమ్మ హెల్త్ అసిస్టెంట్లు రవీందర్ రావు, బాలస్వామి, ఏఎన్ఎంలు పుష్ప లత, శాంత, ఆశా వర్కర్లు , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల కేంద్రంలో మంగళవారం ర్యాలీ నిర్వహించి ర్యాలీలో చిన్న కుటుంబం చింతలేని కుటుంబం , ఒక్కరు ముద్దు ఇద్దరు హద్దు, కుటుంబ నియంత్రణము పాటిదాం, ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమములో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ తారాసింగ్, డాక్టర్ స్వప్న, డాక్టర్ బిక్కు, డాక్టర్ శివలీల, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, పి హెచ్ ఎన్ జోన్స్, సూపర్వైజర్స్ ప్రభావతి, శంకరమ్మ, ఎల్డి మల్లేష్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యాసంస్థల బంద్

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

నేడు 12న నిర్వహించే విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అన్నారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలో ఎస్ఎఫ్ఐ ,డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధమ్ సైదులు అధ్యక్షతన నిర్వహించారు. జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశా లలకు ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు అందలేదని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్ని తక్షణమే అంద జేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో 42 ప్రకారం ప్రైవేటు పాఠశాలలో స్టేషనరీ, యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు బుక్స్ అమ్మకూడదని నిబంధనలు ఉన్న ఎక్కడ అమలు పరచడం లేదని, ప్రైవేటు పాఠశాలలు నేడు పుస్తకాల దుకాణాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ అధ్యక్ష



కార్యదర్శులు సైదులు, శివ వర్మ, ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు సయ్యద్, డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు సుల్తాన్, రమేష్, హరీష్, బాలు, నరేష్ పాల్గొన్నారు

కందనూలు : నాగర్ కర్నూలు జిల్లాలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని వారు అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన బిల్డింగ్ ని తక్షణమే నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, రవి, కార్తీక్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలంలో విద్యారంగ సమస్యల సాధన కోసం నేడు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే బందును విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధంసైదులు డిమాండ్ చేశారు. ఎంఈఓ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని నేడు విద్యాసంస్థలకు బందుకు పిలుపునిచ్చారు.

కందనూలు :ఈ నెల 12వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల(పాఠశాలలు, జూనియర్ కళాశాలల) బంద్ కు వామపక్ష యువజన సంఘాలు ఏ ఐ వై ఎఫ్, డీవైఎఫ్ఐ, పీవైఎల్, ఏఐఎఫ్ డీవై రాష్ట్ర కమిటీలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ,ప్రత్యక్షంగా బంద్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మారేడు శివశంకర్, ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

కోడేరు : రాష్ట్రంలో విద్యాసంస్థల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 12న బందుకు పిలుపునిచ్చినట్లు ఎస్ఎఫ్ఐ, సంఘ నాయకులు పేర్కొన్నారు. కోడేరు మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి సంఘా ల నాయకులు సమావేశాన్ని నిర్వహి ంచారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి రాజేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు భాస్కర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే జూలై 12న బంద్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏ రామకృష్ణ తెలిపారు. మంగళవారం కొల్లాపూర్ తాలూకాలోని చుట్టుపక్కల గ్రామంలో ఉన్న విద్యాసంస్థలనుఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు.కార్యక్రమంలో చందు, బన్నీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి జీపీ కార్మికుల వినతి

తిమ్మాజిపేట : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి పర్మనెంట్ చేసి వేతనాలు పెంచాలని యుటిఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె ఆరో రోజులో భాగంగా తిమ్మాజీపేట మండల కేంద్రంలో మంగళవారం గ్రామపంచాయతీ కార్మికులకు సంపూర్ణ సంఘీ భావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పర్వతాలు కోశాధికారి అశోక్ ,యూనియన్ మండల నాయకులు రమేష్ ,వెంకటయ్య ,సూర్యం ,బాలరాజు, సురేందర్ ,మల్లికార్జున్, కృష్ణయ్య రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : చెవిటి మూగ గుడ్డి ప్రభుత్వానికి సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ కు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కుసునూరు రామకృష్ణ, గ్రామ పంచాయతీ కార్మికులు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ పర్వతాలు, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సమితి సభ్యులు వార్ల వెం కటయ్య ,మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందికొండ గీత, గ్రామపంచాయతీ వర్కర్స్ యూని యన్ జిల్లా నాయకులు రాము ,కురుమయ్య, కాసిం, ఈ సూప్ శాంతయ్య ,కృష్ణ, వెంకటరెడ్డి, రాము నాగయ్య ,తిరుపతయ్య, ఎల్లయ్య ,కురు మయ్య, కృష్ణయ్య,వెంకటయ్య, అలివేలమ్మ, దేవేంద్రమ్మ, వెంకటమ్మ రామేశ్వరమ్మ, పాల్గొన్నారు.

తెలకపల్లి : గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెను విచ్చినం చేయడానికి ప్రభుత్వం కుట్ర చేస్తుందని గ్రామపంచాయతీ యూనియన్ నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ అన్నారు. మంగళవారం తెలకపల్లి మండల కేంద్రంలో రెగ్యులరైజ్ కార్మికులతో చేత్త ఎత్తిస్తుంటే కార్మికులు ట్రాక్టర్ ను అడ్డుకొని నిరసన చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు లింగస్వామి, రాములు, రాజు, పరుషరాములు, మైశమ్మ అలివేల,పార్వతమ్మ పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా జరిగే అటువంటి సమ్మెలో భాగంగా కొల్లాపూర్ మండలంలోని ఆర్డిఓ ఆఫీస్ ముందర గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్నటువంటి సమ్మె ఆరవ రోజు సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి, ఈశ్వర్ హాజరై కార్మికులకు మద్దతు తెలుపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ



కార్మికులు సత్యం, ఆశన్న, వెంకటేష్, సాయిరాం, రామస్వామి, నరసింహ, చంద్రమ్మ, లక్ష్మీ, సైదమ్మ, కేశవ అమ్మ, మద్దిలేటి, బాలస్వామి, దేవమ్మ, ఎల్లమ్మ, సాయమ్మ, బాలయ్య మరియు గ్రామ పంచాయతీ జిల్లా కార్యదర్శి మల్లేష్ పాల్గొన్నారు.

వెల్దండ : సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన దీక్షలు మంగళవారంతో 6 వ రోజుకు చేరుకున్నాయి. మండల కేంద్రంలోని శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి తమ నిరసనను చేశారు. అలాగే పంచాయతీ కార్మికుల దీక్షలకు కేవీపీఎస్ నాయకులు పాండు మద్దతు తెలిపారు. పంచాయతీ కార్మికులు మురళి ,యాదయ్య, విమల్ ,మైనుద్దీన్, లక్ష్మీ నారి, బొజ్జయ్య, రుక్కయ్య , భీమమ్మ, నరేష్, కృష్ణ ,నీలమ్మ, పాల్గొన్నారు.

బల్మూరు : గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్లు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు నిరంజన్ కొండయ్య నాయకులు శంకర్ పర్వతాలు విద్యాసు ఈశ్వరయ్య సుల్తాన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తాడూర్ :జీపీ కార్మికుల సమస్య లు ప్రభుత్వం పట్టించుకోదా అని యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్నారు మంగళవారం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో బిజినపల్లి మండల ప్రధాన కార్యదర్శి స్వామి మండల అధ్యక్ష కార్యదర్శులు సుబ్బయ్య ఆనంద్ రాములు కైరత్ బాలయ్య వెంకటయ్య ఎల్లమ్మ నర్సమ్మ పాల్గొన్నారు.

బిజినేపల్లి.: గ్రామ పంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేసి వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 6వ రోజులో భాగంగా బిజినపల్లి మండల కేంద్రంలో మంగళవారం ర్యాలీ నిర్వహించి డాక్టర్ అంబేద్కర్ కు వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మండల అధ్యక్ష కార్యదర్శులు రాములు స్వామి ఖథాల్ మైబూస్ మల్లేష్ ,సురేష్, పరశురాములు ,దస్తగిరి, రామకృష్ణ ,రామేశ్వరం, బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు

కొల్లాపూర్ : మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా జరిగే అటువంటి సమ్మెలో భాగంగా కొల్లాపూర్ మండ లంలోని ఆర్డిఓ ఆఫీస్ ముందర గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్నటువంటి సమ్మె ఆరవ రోజు సందర్భంగా సిఐటియు జిల్లా ఉపా ధ్యక్షులు డి, ఈశ్వర్ హాజరై కార్మికులకు మద్దతు తెలిపారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు సత్యం, ఆశన్న, వెంకటేష్, సాయిరాం, రామస్వామి, నరసింహ, చంద్రమ్మ, లక్ష్మీ, సైదమ్మ కేశవ అమ్మ, మద్దిలేటి, బాలస్వామి, దేవమ్మ, ఎల్లమ్మ సాయమ్మ, బాలయ్య, గ్రామపంచాయతీ జిల్లా కార్యదర్శి మల్లేష్ పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇన్చార్జ్ పొనుగోటి శ్రీపతిరావు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల వెంకటేశ్వర్లు మండల అధ్యక్ష కార్యదర్శులు రాములు కథాల్ మైబూస్ మల్లేష్ లక్ష్మయ్య పరశురాములు స్వామి సురేష్ కురుమయ్య పాల్గొన్నారు.

పెంట్ల వెల్లి : మండల కేంద్రంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డిఈశ్వర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేశారు. సిఐటియు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, చిట్టెమ్మ చాలమ్మ, వెంకటమ్మ, అంబులమ్మ, దేవమ్మ, పెంటమ్మ, ఈశ్వరయ్య, చందు, కృష్ణయ్య, మాసూమ్, చెన్నమ్మ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : గ్రామపంచాయతీ కార్మికులు తలపెట్టిన సమ్మె కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహ మద్దతు తెలిపారు.

వంగూరు : గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు గ్రామపంచాయతీ కార్మికులు సిఐటియు నాయకులు ఆరవ రోజు సమ్మె సందర్భంగా మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. సిఐటియు జిల్లా నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ ఆంజనేయులు , బీఎస్పీ అచ్చంపేట నియోజకవర్గం ఇన్చార్జి కొయ్యల శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా నాయకులు బొల్లె జగన్ మండల కార్యదర్శి వెంకటయ్య సమ్మె శిబిరం వద్దకు వచ్చి తమ మద్దతు తెలియజేశారు

ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చే దిశగా
రైతుల ఆలోచన విధానం ఉండాలి..

• రాష్ట్ర పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రాం చందర్ నాయక్..

నవ తెలంగాణ- వెల్దండ

రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చి దిశగా రైతులు ఆలోచన చేసి గొర్రెలను సాదుకోవాలని తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రాం చందర్ అన్నారు. మంగళవారం వెల్దండ మండల పరిధిలోని చౌదర్పల్లి , రాగాయిపల్లీ గ్రామలలో గొల్ల కురుమలకు ప్రభుత్వం అందజేసిన గొర్రెల యూనిట్ల ను పర్యవేక్షించారు. ఈ సందర్భగా రైతులను ఉద్దేశించి జాయింట్ డైరెక్టర్ మాట్లడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అందించిన గొర్రెలను జాగ్రత్తగా కాపాడుకొని ఆదాయ వనరు గా మార్చుకొని లాభం పొందవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి పశుసంవర్ధక శాఖ ఏడి జగదీశ్వరి , రాగాయపల్లి సర్పంచ్ అచ్చాలు రామస్వామి, చౌదర్పల్లి సర్పంచ్ గలమ్మ , ఎంపీటీసీ మోతిలాల్ , గ్రామ గొర్రె కాపరుల ప్రాథమిక సంఘం అధ్యక్షుడు కొండల్ యాదవ్, మెండే బాలయ్య , లోడిగా తిరుపతయ్య , వైద్య సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

పేదలకు అండగా మేమున్నాం: సీపీఐ(ఎం)

.నవతెలంగాణ -వంగూరు

పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాడుతాం , పేదల సొమ్ము పేదలకు ఇవ్వడానికి అధికారులు పాలకులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాలిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతపల్లి గ్రామంలో ఉన్న 11 ఎకరాల 20 కుంటల పొలాన్ని పేదలకు పంచేవరకు పోరాటాలకు సిద్ధం కావాలని వారు సూచించారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని ఉప తాసిల్దార్ వెంకటరమణ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఆంజనేయులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి, శివరాములు, కేవీపీఎస్ నాయకులు జగన్, సీఐటీయూ జిల్లా నాయకుడు అశోక్ పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని తరలించ రాదు...

కొల్లాపూర్ రూరల్ : సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని తరలించ రాదని కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొల్లాపూర్ సబ్ రిజిస్ట్రేషన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ రంగినేని జగదీశ్వర్, నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు రాము యాదవ్, కొల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరశురాం నాయుడు,కొల్లాపూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంతారావు, చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్,కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిద్దె శాంతయ్య,కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వీరపాగ కిరణ్ కుమార్ ,కొల్లాపూర్ టౌన్ మైనార్టీ అధ్యక్షులు జహంగీర్ , కొల్లాపూర్ టౌన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కురుమయ్య,కొల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు వెంకటస్వామి ,పలు గ్రామ పార్టీ అధ్యక్షులు,బెట్టారి నాగయ్య ,రాము,వెంకటేష్, తిరుపతయ్య,రాముడు ,చంద్రు నాయక్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు అందజేత

తెలకపల్లి : విద్యార్థుల అభివృద్ధికై నిరంతరం పాటుపడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్లాస్మేట్ క్లబ్ సేవలు ప్రశంసనీయమైనవని మండల విద్యాధికారి చంద్రుడు నాయక్ అన్నారు. మంగళవారం క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మానం నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి అధ్యక్షత వహించగా ఆలేరు ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి పెద్దూరు ప్రధానోపాధ్యాయులు కొండయ్య లక్నారం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గడ్డంపల్లి ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి మరియు తెలకపల్లి మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి రాజేష్ కోశాధికారి కుమార్ పూర్వ జిల్లా అధ్యక్షులు పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో 9 ఏళ్లగా అవినీతి: జూపల్లి

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో ఈనెల 20న పాలమూరు ప్రజాభేరి సభ ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించిన అనంతరం మొట్టన మొదటిసారిగా నాగర్ కర్నూల్ జిల్లాకి రావడంతో ఆయనకి కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కొల్లాపూర్ చౌరస్తా



నుండి నాగర్ కర్నూల్ కి భారీ కార్ల ర్యాలీగా వచ్చారు ఆయనకి ఎమ్మెల్సీ కుచుకుల్ల దామోదర్ రెడ్డి తనయుడు రాజేష్ రెడ్డి స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 9 ఏళ్లగా అవినీతి , రాక్షస పాలన నడుస్తుందనీ, లక్షలాది తెలంగాణ యువకుల బతుకులు నిరుద్యోగుల మిగిలిపోయారనీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజానీకనీ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పాలిచ్చే నైతిక హర్హత కోల్పోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క క్షణం కూడా అధికారంలో వుండే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వకపోతే వీళ్ళ బతుకులు ఎక్కడ ...? వేండేవి అని ప్రశ్నించారు. అవినీతి పలనాపోవలి అంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలనీ , తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు అధికార బహుమతి ఇవ్వాలనీ రాష్ట్ర ప్రజలను కోరారు.

మహిళలను అక్షరాసులుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం

తాడూర్ : మహి ళలను అక్షరా సులుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం అని జెడ్పి డిప్యూటీ సీఈఓ భాగ్యలక్ష్మి అన్నారు మంగళవారం తాడూరు మండల మహిళా సమైక్యలో అడల్ట్ ఎడ్యుకేషన్ శిక్షణకు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. మహిళలు 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల వరకు అక్షరా సులుగా తీర్చిదిద్దాలని ఉద్దే శంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్ర మంలో డిపిఎం వెంక టయ్య ఎంపీడీవో గంగ మోహన్ ఏపీఎం తిరు పతయ్య పాల్గొన్నారు

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ మాయాంక్ మిట్టల్



కోస్గి : వర్షాకాలం సీజన్లో నాటిన ప్రతి మొక్కను పెరిగేలా చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. మంగళ వారం కోస్గి మండలం లోని కడంపల్లి గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దామరగిద్ద మండలం నుంచి మద్దూర్ మీదుగా కోస్గి వరకు గల దాదాపు 50 కిలోమీటర్‌ల ఇరువైపులా నాటిన మొక్కలను అదనపు కలెక్టర్‌తో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కలను మొక్కు బడిగా నాటరాదన్నారు. హరితహారంలో నాటే మొక్కలు 2 మీటర్ లు తగ్గకుండా చూడాలన్నారు. దామర్ గిద్ద, మద్దూర్ , కోస్గి మండల పరిధి లోని ఇరువైపుల చిన్న మొక్కలను చూసి అధికారుల పై అసహనం వ్యక్తం చేశారు. వర్క్ ఆర్డర్ ప్రకారం పిట్టింగ్ లకు, కూలీలకు ఇవ్వాల్సిన డబ్బులను చెలించలన్నారు. రోడ్డు నుంచి మీటర్ దూరం లో మొక్కలను నాటాలన్నారు. హరితహారం లో అలసత్వం వహించిన అధికారుల పై చర్యలు తీలుకోవాల న్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. రోడ్ వెంబడి అవెన్యూ, మల్టీ లేయర్ మొక్కలలో దూరం ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి జెడ్పీ సీఈఓ జ్యోతి, ఎంపీడీఓ వెంకటయ్య, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం



జోగులాంబ గద్వాల : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ శశికళ, మాతా శిశు సంరక్షణ కేంద్రం దగ్గర జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం డీఎంహెచ్ఓ , మాతా శిశు సంరక్షణ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి, మాత శిశు సంరక్షణ కేంద్రంలో సమావేశం నిర్వహించి వైద్య సిబ్బందికి, ఆశలకి , ప్రపంచ జనాభా దినోత్సవం ప్రాముఖ్యత , కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించారు. డీఎంహెచ్ఓ ప్రోగ్రాం ఆఫీసర్స్ , కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన వైద్యులకు, వైద్య సిబ్బందికి, కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించిన వారికి నగదు ప్రోత్సాహం అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్.నర్మద, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. ఇర్షాద్, డాక్టర్ రాజు, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల వైద్యాధికారులు, అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్స్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ వైద్య సిబ్బంది. కే మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసులు, రామకృష్ణుడు, నరేంద్రబాబు, శివన్న, వరలక్ష్మి, తిరుమల్ రెడ్డి, శ్యాంసుందర్, రామాంజనేయులు, సాదిక్ ,శ్రీనివాసులు, అర్బన్ హెల్త్ సెంటర్స్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గట్టు : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా జూలై 11న నిర్వహించే దినోత్సవాన్ని మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని రోగులకు మెరుగైన వైద్యం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్, హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ జనాభా సమస్యలపై అవగాహన పెంచడానికి ప్రపంచ దినోత్సవం సందర్భంగా కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యత, లింగ సమానత్వం, పేదరికం తదితర జనాభా సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోడాక్టర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊట్కూర్ : ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో ఊట్కూర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , ప్రభుత్వ వైద్యులు హబీబ్ స్రవంతి మాట్లాడుతూ అధిక జనాభా వల్ల కుటుంబానికి నష్టమే తప్ప మేలు జరగదని ఒకరు లేదా ఇద్దరు పిల్లలతో చాలించుకుని కుటుంబ నియంత్రణను పాటించాలని సూచించారు. ఒకరు లేక ఇద్దరు ఉంటే సంతోషంగా ఉండొచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ , ఆరోగ్య పర్యవేక్షకులు మణిమాల, నర్సిములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ , ఆశా వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

గట్టు : మండలంలోని బోయలగూడెం గ్రామంలో బీజేపీ నాయకులు ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలంలోని బోయలగూడెం చెందిన బీజేపీ నాయకులు ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి, కృష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో నాయకులు హజురప్ప, ముకీ రామయ్య వీరితో పాటు మరో 35 మంది గులాబీ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే సతీమణి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు రాధా, బీఆర్ఎస్ నాయకులు రామాంజనేయులు, వీరేష్ గౌడ్, కురుమన్న, ధరూర్ మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి జాంపల్లి భరతసింహా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి : సర్పంచు

జోగులాంబ గద్వాల : గద్వాల మండలం కొండపల్లి పాఠశాలలో బాలికలకు మంగళవారం సర్పంచ్ బండ్ల జ్యోతి సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. నేనేకా గ్లోబల్, పీపుల్ హెల్పింగ్ చిల్డ్రెన్ సహకారంతో ప్రిన్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలకు మూడు నెలలకు సరిపడ సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి మాట్లాడుతూ ప్రతి బాలిక వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన పెంచుకొని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. అలాగే బాలికలు చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశలోనే వాళ్ల ప్రతిభను వెలికి తీయాలని అన్నారు. అనంతరం విద్యార్థినీలకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాది వరలక్ష్మి దేవి, సర్పంచ్ మహేశ్వరమ్మ, ఉప సర్పంచ్ పరుశరామ్, ప్రిన్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గిరిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, ఉపాధ్యాయులు, బీఆర్ఎస్ నాయకులు గోపి రెడ్డి, సత్యనారాయణ, నర్సింహు లు, కురుమన్న, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బీ. ఆంజనేయులు

జోగులాంబ గద్వాల్ : రాష్ట్రంలో 2వ ఏఎన్ఎంలను ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా బేషరతుగా రెగ్యులర్ చేయాలని టీఎస్ రాష్ట్ర 2 ఏఎన్ఎం యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ధర్నాలో భాగంగా మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లాలో పాత కలెక్టర్ కార్యాలయం పక్కన ధర్నా నిర్వహించి, ర్యాలీగా వెళ్లి డీఎంహెచ్ఓ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బీ ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వీరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జూలై 10,11వ తేదీలలో 48గంటల నిరవధిక సమ్మె నిన్న, సోమవారం కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. బుధవారం జిల్లా కేంద్రాల్లోడీఎంహెచ్ఓ కార్యాలయం ముందు స్థలం లేనందున పాత కలెక్టర్ కార్యాలయం కూడలిలో ధర్నా చేస్తున్నామన్నారు.తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ డిమాడ్లను ప్రభుత్వం 15 రోజులలోపు పరిష్కరి ంచని ఎడల రాబోయే రోజుల్లో మరిన్ని పోరాటాలకి కారణమవుతారని ఏఐటీ యూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగన్న హెచ్చరించారు. గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి శీశల వెంకటరెడ్డి. టీఎస్‌పీ అనిల్ కుమార్, మనీ, మండ్ల రవి, వెంకటేష్ తదితరులు మద్దతు ప్రకటించారు.ఎన్‌హెచ్ఎం, 2వ ఏఎన్ఎం సంఘం జిల్లా నాయకురాలు పద్మ, విద్యావతి, సరస్వతి, అరుణ, కవిత ,మాధవి , మద్దమ్మ , శిరీషలతో పాటు 50 మంది ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పెద్దపొర్ల వీఆర్ఏ సస్పెన్షన్

ఊట్కూర్ : మండలంలోని నాగిరెడ్డి పల్లి వాగు నుంచి ఊట్కూరు కు రావాల్సిన ఇసుక ట్రాక్టర్ సమిస్తాపూర్ గ్రామానికి తరలిస్తుండగా ఎం ఆర్ఐ రాఘవేంద్ర రెడ్డి పట్టుకుని విచారించారు. కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశం మేరకు పెద్దపొర్ల గ్రామ వీఆర్ఏ తిరుపతిని సస్పెన్షన్ చేసినట్లు తహసీల్దార్ తిరుపతియ్య తెలిపారు.

రికార్డులు క్రమ పద్ధతిలో ఉంచండి : కలెక్టర్

జోగులాంబ గద్వాల : నూతన ఐడీఓసీ కార్యాలయంలో ఉన్న ఫైల్స్, రికార్డ్స్ అన్ని కూడా క్రమ పద్ధతిలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సెక్షన్ సూపరింటెండెంట్‌లను ఆదేశించారు. మంగళవారం నూతన ఐడీఓసీ కార్యాలయంలో రికార్డ్స్ రూమ్‌ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఏర్పడినప్పటి నుంచి ఫైల్స్ , రికార్డ్స్ అన్ని కూడా క్రమ పద్ధతిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనుభవం కలిగి ఉన్న వారిని పిలిపించి మండలం , గ్రామ పంచాయితీల వారీగా ఫైల్స్ , రికార్డ్స్ అన్నింటినీ సంవత్సరం వారీగా ర్యాకులలో అమర్చాలని అన్నారు. ఏ,బీ,సీ, హెచ్ సెక్షన్ల వారీగా ఉన్న ఫైల్స్ అన్ని కూడా సంవత్సరం వారీగా వరుస క్రమపద్ధతిలో ఉంచాలని అన్నారు.కార్యక్రమంలో ఏఓ యాదగిరి , సూపరింటెండెంట్ లు మదన్ మోహన్ , రాజు , ఎల్లయ్య , చైతన్య , మనోహర్ , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ.నరసింహ
- కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

అలంపూర్ : కార్మికుల సమస్యలు పరిష్కరించాలి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ.నరసింహ అన్నారు. మంగళవారం అలంపూర్ మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ.నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల మంది జీపీ కార్మికులున్నారని, కరోనా కాలంలో కార్మికులు వారి కుటుంబాలను విడిచి పారిశుధ్య పనులు నిర్వహించారని, వారి ధైర్యానికి మెచ్చుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి సఫాయన్న నీకు సలామని పొగిడి నేడు వారి సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు.జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 19వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మెలో కార్మికులు జీపీ మండల ఉపాధ్యక్షుడు ఎస్ఎచ్. మద్దిలేటి, లాలన్న, శివానందు, మహేందర్, షాలు, శేఖర్, సూరి అఖిల్, మద్దిలేటి, లక్ష్మీదేవమ్మ, ఎజేంద్ర పాల్గొన్నారు.

డిమాండ్‌లను పరిష్కరించాలి : ఎస్ఎస్‌యూఐ

జోగులాంబ గద్వాల /ధరూర్ : తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులకు ఎస్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ డిమాండ్ చేశారు.జోగులాంబ గద్వాల, ధరూరు మండల కేంద్రంలోలో సమ్మె చేస్తున్న వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. రూ.26వేల వేతనం చెల్లించాలని, కార్మికుల రెగ్యూలరైజ్‌ను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో 19 ఉత్తమ గ్రామ పంచాయితీ అవార్డులను పొందింది కేవలం కార్మికుల వల్లే అన్న విషయం రాష్ట్ర ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. పీఆర్సీ కమిషన్ ప్రకారం.. రాష్ట్రంలో కనీస వేతనం రూ. 19,500 ఉండాలని సూచించిందని, కానీ అందుకు విరుద్ధంగా గ్రామ పంచాయితీ కార్మికులకు రూ. 9000వేలు ఇవ్వడం కార్మికులను చిన్నచూపు చూడడమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరిత గతిన కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే కార్మికుల పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు , నాయకులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

కృష్ణ : గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ భుట్టో డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో జీపీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె మంగళవారంతో ఆరోరోజుకు చేరింది. దీంతో కార్మికులంతా మండలకేంద్రంలో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పంచాయితీ కార్మికు లతో చర్చలు జరపి కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.కార్యక్రమంలో కార్మి కుల సంఘం మండల అధ్యక్షులు తాయప్ప, హుస్సేనప్ప, భీ మ్సప్ప, చాకలి మల్ల ప్ప, శంకరప్ప, నరేష్ , వెంకటేష్ , శరణప్ప , బసప్ప, సాబెమ్మ, మహదేవ్, దేవమ్మ పాల్గొన్నారు.


అలంపూర్‌లో..

ఆర్డీఓకు వినతి

ఊట్కూర్ : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఊట్కూర్ తాహసీల్దార్ కార్యాలయం ఎదుట నారాయణపేట ఆర్డీఓకు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టీ యూ జిల్లా కార్యదర్శి సుశాంత్ , మండల అధ్యక్షులు డీ. హనుమంతు, నారాయణ, పోలప్ప, వై శంకర్, ఉదయ్, కనకప్ప , సత్యం, డీ. శంకర్ , నాగేష్ , మార్కండేయ , కాజీమ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.


ధరూర్‌లో..



కృష్ణలో..


ఊట్కూర్‌లో..

నేటి బంద్‌ను జయప్రదం చేయండి

- వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు

జోగులాంబ గద్వాల : రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్న బంద్‌లో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. మంగళవారం వామపక్ష నాయకులు ఏర్పాటు చసిన సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు హలీం పాషా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బత్తాలయ్య , ఏఐఎస్ఎఫ్ హరికృష్ణ, రాజ్ కుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ ఫీజులు దందా కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మన ఊరు- మనబస్తీ-మనబడి నిధులు గుత్తేదారులు తూతూ మంత్రంగా మాత్రమే పనులు చేపట్టారన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అందని ద్రాక్షగా మారిందని వాపోయారు. రాష్ట్రంలో గత నాలుగేళ్ల నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ రూ.5,177 కోట్లు పెండింగులో ఉన్నాయని, వాటిని విడుదల చేయడం లేదన్నారు. గురుకులాలు, కేజీబీవీలు, ఇంటర్ కళాశాలలుగా అఫ్ గ్రేడ్ చేసిన కేజీబీవీలు భవనాలు లేక అరకొర సౌకర్యాలతో అద్దె భవనాల్లో కొనసాగు తున్నాయన్నారు. రాష్ట్రంలో భారీ సంఖ్యలో ఖాళీగా ఉన్న టీచర్,లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల, కళాశాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కదిలించి బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.

ఊట్కూర్ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాఠశాలలు, ఇంటర్ కళా శాలలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే బంద్‌ను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతు, పీ వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దు కోరారు. మంగళవారం మండల కేంద్రమైన ఉట్కూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పోరేట్,ప్రైవేట్ ఫీజులు దందా కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రభుత్వం కార్పొరేట్ విద్య సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న పరిస్థితి ఉన్నదని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ పాఠ్యపుస్తకాలు అందించి,ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్స్ అందించాలన్నారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక,నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. కార్పోరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో ఇష్టారాజ్యంగా వసూళ్లు చేస్తున్న ఫీజులను నియంత్రించి, ఫీజు నియంత్రణ చట్టం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి వై ఎల్ మండల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి పిడిఎస్ యు జిల్లా నాయకులు ,శేఖర్ పి వై ఎల్ నాయకులు శివ భరత్ ,అజయ్ ,శివరాజ్ పాల్గొన్నారు.


జోగులాంబ గద్వాలలో..

నూతన గ్రామపంచాయతీ కార్యాలయాలకు శంకుస్థాపన

మరికల్ : మండలంలోని పలు గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. మంగళవారం మరికల్ మండల పరిధిలోని ఏ క్లాస్‌పూర్, గ్రామంలో నూతన గ్రామపంచాయతీ శంకుస్థాపన కార్యక్రమాన్ని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, ఆధ్వర్యంలో మరికల్ మండలంలోని ఎలిగేండ్ల, పసుపుల గ్రామం లో పేట నియోజక వర్గం ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి, పసుపుల సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ నరసింహారెడ్డిలు, పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మరికల్ మండలకేంద్రంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయానికి ఎమ్మెల్యేతో పాటు సర్పంచ్ కే. గోవర్ధన్, ఎక్లాస్పూర్ సర్పంచ్ చింతలయ్య ,నారాయణపేట జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ సురేఖ రెడ్డి, ఎంపీటీసీలు సుజాత శ్రీనివాసులు, సీమ గోపాల్‌లు హాజరై టెంకాయలు కొట్టారు. అనంతరం మరికల్ మండలంలోని అప్పంపల్లి, మరికల్ తదితర గ్రామాలలో మంజురైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ రామకోటి, సీనియర్ అసిస్టెంట్ గోపాల్ రావు, ఆర్ఐ శ్రీశైలం, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య, మరికల్ మాజీ సర్పంచులు, జగదీష్, జోగు రామస్వామి, రాజమూరు కొండారెడ్డి, వెంకట్ రెడ్డి, మరికల్ మండల మత్స్యకార్మిక సంఘం చైర్మన్ కానుగంటి నారాయణ, పెంట మీద నర్సింలు, వీర బసంత్ కుమార్, నాగేందర్ గౌడ్, అశోక్ కుమార్, పెంట మీది రాఘవేందర్, నాగరాజు, రామకృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, లంబడి రాములు, సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కన్వీనర్ బాల్ రామ్
- ఎంఈ ఓ కార్యాలయం ఎదుట ధర్నా


మరికల్‌లో..

మరికల్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు మండలకేంద్రంలో మంగళవారం ఎంఈఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కన్వీనర్ బాల్ రామ్ మాట్లాడుతూ 2022 మార్చ్ లో మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. ఎనిమిది నెలల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, గుడ్డుకు అదనపు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.పీఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టబద్ధమైన సౌక ర్యాలు కల్పించాలని జూలై 10 నుంచి మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా టోకెన్ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ధర్నా ఉంటుందన్నారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం మండల నాయకులు తిరుపతమ్మ, రాజేశ్వరి, వెంకటేశు , రాధమ్మ, భాగ్యమ్మ ,అనిత అంజనేయులు, లక్ష్మీదేవి ,సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.


మాగనూర్‌లో..

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

మాగనూర్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రెండవ రోజు మాగనూరు మండల కేంద్రంలో హై స్కూల్ నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కోకన్వీనర్ ఆంజనేయులు , సీనియర్ నాయకులు భరత్ కుమార్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రెండు రోజులు స్కూల్లో వంట బందు చేసి ధర్నా కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోతే ఈ కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. మద్దతుగా సీపీఎం పార్టీ భరత్ కుమార్, డీవైఎఫ్ఐ నాయకులు రాఘవేంద్ర, మాగనూరు కృష్ణ మండలాల మధ్యాహ్న భోజన యూనియన్ నాయకులు ప్రమీల, లక్ష్మీ, దేవమ్మ, గౌసియా, గంగమ్మ, మైముదా, బాబు, మంగమ్మ, శంకరమ్మ, సరస్వతి, ఉమాదేవి, మారెమ్మ, సారా, వరలక్ష్మి, రూప, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ఉండవల్లి: గ్రామాల అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో ప్రతి గ్రామంలోని సీసీ రోడ్లు , డ్రైనేజీల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తుందని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. మంగళవారం మానవపాడు మండలంలోని మద్దూరు గ్రామంలో రూ.25 లక్షలతో సీసీరోడ్లు, డ్రైనేజీలు, జంగాల కో కమ్యూనిటీ హాల్ మంజూరు చేసి భూమిపూజా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి చెందినప్పుడే బాపూజీ కలలు నెరవేరుతాయని అన్నారు. పనుల్లో నాణ్యత పాటించి గ్రామ అభివృ ద్ధికి తోడ్పడాలని కోరారు. గ్రామ ప్రజలందరూ ఐక్యతతో తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు లక్ష్మీదేవి, బీఆర్ఎస్ నాయకులు వెంకటే శ్వర్లు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు. అంతకు ముందు బ్యాండ్ మేళాలతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

పత్తి రైతులను ఆదుకోవాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్



జోగులాంబ గద్వాల : పత్తి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్ చేశారు. మంగళ వారం జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎర్ర తెగులు వైరస్ సోకి, సుంకు రాకపో వడంతో పంటలు నష్టపో యిన మల్దకల్లు, బిజ్వరం గ్రామాలలోని సీడీపత్తి రైతుల పంటలను తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంట పొలాలను పరిశీలన చేసి రైతులతో మాట్లాడారు. గద్వాల ప్రాంతంలో 40 నుంచి 50 వేల ఎకరాలలో సిడి పత్తి రైతులు సాగు చేస్తున్నారని అన్నారు.2015- 16 సంవత్సరంలో ఎర్ర తెగులు సోకి 57 వేల ఎకరాలలో పంట నష్టం జరిగిందని, మళ్లీ ఈ సంవత్సరం కూడా వేల ఎకరాలలో పంటలు పెద్ద ఎత్తున నష్టపోవడం జరిగిందని రైతులు వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి అప్పుల ఊబిలో కోరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం విత్తన కంపెనీలతో మాట్లాడి జిల్లాలో సమగ్రమైన విచారణ చేసి నివేదిక రూపొందించి నష్టపోయిన రైతులందరికీ నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు వీవీ నరసింహ పాండురంగ రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి, శివన్న, సీతారాములు, సామేలు, బుచ్చన్న, ప్రభుదాసు, గోపాలు, మల్లీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు ప్రజల వైపా.. కంపెనీ వైపా..?

- జిల్లా కన్వీనర్ ఎస్. లక్ష్మయ్య

మరికల్ : మండలంలోని చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని 11వ రోజు నిరవధిక రిలే ధర్నాలను కుల అసమానతల పోరాట సమితి నారాయణపేట జిల్లా కన్వీనర్ ఎస్ లక్ష్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఓట్లు వేస్తే గెలిచిన స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజల వైపు కాకుండా కంపెనీ యాజమాన్యం వైపు నిలబడడం శోచనీయమన్నారు. ప్రజా వ్యతిరేక విధనాలు అవలంబిస్తూ ప్రజల జీవితాలను, భవిష్యత్‌తరాలను నాశనం చేసే ఇథనాల్ కంపెనీని ఈ కరువు జిల్లాలో ప్రారంభించడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఈ కంపెనీ విషయంలో నోరు తెరిచి ప్రజలకు ఏ విషయం చెప్పలేని ఎమ్మెల్యేలను ఎన్నుకోవడం ప్రజలకు శాపంగా మారిందన్నారు. ఇప్పటికైనా కంపెనీని రద్దు చేయాలని ,లేని పక్షంలో ఈ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.ఈ ధర్నాలో కులనిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు మహాదేవ్ , మంజుల, ఆంజనేయులు, నర్వ లక్ష్మమ్మ , కొండమ్మ, చంద్రమ్మ, వెంకటయ్య , కుమ్మరి నర్సింగమ్మ , బీ. నరేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభ పురస్కారం

గట్టు : తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ఆదేశాల మేరకు స్థాపించిన జై నడిగడ్డ యువత జిల్లా సలహాదారుడు ఎన్ రాములు అధ్యక్షతన పది, ఇంటర్‌లలో మొదటి, రెండు ర్యాంకులతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల ప్రతిభకు సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా నోడల్ అధికారి హృదయ రాజు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలోని విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం చాలా గొప్ప విషయం అని అన్నారు. ఈ సంస్థ జిల్లాలోని అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు సేవ చేయడంలో ముందు వరుసలో ఉండటం అభినందనీయం అని పేర్కొన్నారు. చట్టం న్యాయం అనే తన్నీరు శ్రీనివాస్ రావు పబ్లిషర్స్ బుక్స్ ను సింధనూర్ మహేష్ డొనేట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నర్సింలు, జై నడిగడ్డ యువత జిల్లా సలహాదారుడు బొప్పల శ్రీనివాస్ జిల్లా, సమన్వయకర్తలు కుర్వ వీరేష్, బోయ సత్యం, రామాంజనేయులు గట్టన్న రంగస్వామి గౌడ్ కోశాధికారి మోహన్ గౌడ్, రాజోలి మండల చీఫ్ కో ఆర్డినేటర్ విష్ణు ప్రతాప్, మండల సమన్వయకర్త పరుశ రాముడు, వడ్డేపల్లి చీఫ్ కో ఆర్డినేటర్ వెంకటేష్, అయిజ మండల సమన్వయకర్తలు అంజి, నరేష్, వీరన్న , రాముడు, గట్టు మండల సమన్వయకర్తలు మోహన్ గౌడ్, శ్యామ్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, సుధీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.